సిపిఐ 28వ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఒంగోలులో జరిగిన ప్రదర్శనలో పాల్గొన్న భారత కమ్యూనిస్టు పార్టీ నెల్లూరు జిల్లా కార్యదర్శి అరిగెల నాగేంద్ర కార్యదర్శి నాయకత్వంలో పాల్గొన్న సిపిఐ నాయకులు కార్యకర్తలు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

ఆదివారం 24 ఆగస్టు, 2025 | 4 పేజీలు

టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం అందరికీ స్ఫూర్తి: సబ్ కలెక్టర్

విశాలాంధ్ర- కందుకూరు: ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని కందుకూరు సబ్ కలెక్టర్ దామెర హిమ వంశి అన్నారు. ఆంధ్ర కేసరి 154 వ జయంతి సందర్భంగా కందుకూరు పట్టణంలోని కోవూరు రోడ్డు నందు ఉన్న ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు కాంస్య విగ్రహం వద్ద ఆంధ్ర కేసరి సేవాసమితి వారి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి పాల్గొని ఆంధ్రకేసరి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్ర కేసరి సేవా సమితి అధ్యక్షులు మంచి రాజు మురళీమోహన్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో సబ్ కలెక్టర్ హిమవంశీ మాట్లాడుతూ ఆంధ్ర కేసరి టంగుటూరు ప్రకాశం పంతులు జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. అలాంటి మహనీయుల త్యాగాన్ని ఎన్నటికీ మరిచిపోకూడదని, వారి ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు నడవాలని అప్పుడే వారికి ఘనమైన నివాళులర్పించిన వారమవుతామని అన్నారు. డీఎస్పీ సిహెచ్ వి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఆంధ్ర కేసరి ధైర్యాన్ని, వారు దేశానికి చేసిన సేవను ప్రతి ఒక్కరూ గుర్తించుకొని వారి స్మరించుకోవడం మన కర్తవ్యం అని అన్నారు. ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్ర కేసరి మన రాష్ట్రానికి ఎన్నో మంచి పనులు చేశారని, వారు దేశం కోసం, రాష్ట్రం కోసం చేసిన సేవలు మరువ లేవని అన్నారు. టిడిపి పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్ర కేసరి బ్రిటిష్ వారి తుపాకికి ఎదురొడ్డిన మహా ధైర్యశాలి అని అన్నారు. బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఘట్టమనేని హరి బాబు మాట్లాడుతూ ఆంధ్ర కేసరి సేవా సమితి ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి ప్రధాన కార్యదర్శి ఇప్పగుంట సుబ్ర హ్మణ్యం, బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఐవీ నాగరాజారావు, ఆర్య వైశ్య మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఆర్.వి, నారాయణం రాధా కృష్ణమా చార్యులు, చలంచర్ల రమణమూర్తి,పిన్నం రాజు ప్రభాకర్, బ్రహ్మా నందం, న్యాయవాది జగదీష్, బిజెపి పట్టణ అధ్యక్షులు మన్నేపల్లి ప్రసాదరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్లమూడి సురేష్, బెజవాడ ప్రసాద్, చిలకపాటి మధు,పోకూరి రాంబాబు, షేక్ రఫీ, మురారిశెట్టి సుధీర్ కుమార్, ఇస్కాల మధు, కోటా కిషోర్ పాల్గొన్నారు.

విఎస్‌యూలో పర్యావరణం,పోషణ ప్రజా ఆరోగ్యంపై

అంతర్జాతీయ సదస్సు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : విక్రమ సింహపురి విశ్వవిద్యాలయలో సెప్టెంబరు. 16, 17 తేదీలలో పర్యావరణం,పోషణ, ప్రజా ఆరోగ్యం సమస్యలపై అంతర్జాతీయ సదస్సు జరగనుంది. ఈ సదస్సును విశ్వవిద్యాలయం మెరైన్ బయాలజీ విభాగం, ఐయెంకి పబ్లిష్ కో హైదరాబాద్, యోగి వేమన విశ్వవిద్యాలయం మైక్రో బయాలజీ విభాగం సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు వెల్లడించారు.సదస్సు పోస్టర్లను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వివిధ విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థల నుండి శాస్త్రవేత్తలు, పరిశోధన విద్యార్థులు, ఆచార్యులు పాల్గొననున్నారని తెలిపారు. ఈ అవకాశం దేశంలోని పరిశోధనా సంస్థలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. కె. సునీత, విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్. విజయ, మెరైన్ బయాలజీ విభాగం హెడ్ డా. ఎం. హనుమారెడ్డి, సదస్సుఆర్గనైజింగ్ సెక్రటరీలు డా. సిహెచ్. వెంకట్రాయులు, ఆచార్య ఎల్. వీరాంజనేయ రెడ్డి, ఆచార్య కె. మల్లికార్జున ,కన్వీనర్ ఆచార్య పి. చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.సదస్సు పూర్తి వివరాలను విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని వైస్ ఛాన్సలర్ తెలిపారు.

గురువింద పూడి రోడ్డుకు మోక్షం ఎన్నటికో..?

విశాలాంధ్ర -మనుబోలు : మనుబోలు మండలం గురివిందపూడి గ్రామానికి వెళ్లే రోడ్డుకు మోక్షం ఎప్పుడు అని గ్రామస్తులు వాపోతున్నారు. గత సార్వత్రిక ఎన్నికల ముందు రోడ్డు వేసేందుకు పాత రోడ్డును జేసీబీలతో తొలగించారు. అప్పటినుండి రోడ్డు నిర్మాణం జరగలేదు హైవే నుండి సుమారు రెండు కిలోమీటర్లు గ్రామంలోకి వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఈ ప్రయాణంలో గ్రామ ప్రజలు నరకం చూస్తున్నారంటూ పలువురు ఆరోపణలు చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులు వృద్ధులు కాలి నడకన గ్రామానికి వెళ్లే వాళ్ళు ఇబ్బందులు వర్ణతీతంగా ఉన్నాయి. రోడ్డు గుంటల భయంగా మారిందని ఆరోపణలు చేస్తున్నారు.అనేకమంది స్కూటర్లులు జారిపడి ఆసుపత్రి పాలవుతున్నారట్టు విమర్శలు గుప్పిస్తున్నారు. రాబోయే వర్ష కాలంలో ప్రజలు మరింత ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని ఇకనైనా అధికారులు స్పందించి రోడ్డుకు మోక్షం కలిగించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రత్యేక జిల్లా కోరుతూ

కావలి జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-కావలి: కావలిని జిల్లాగా ప్రకటించాలని కోరుతూ కావలి జిల్లా సాధన సమితి సభ్యులు ఈరోజు కావలి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి అనంతరం కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కావలి జిల్లా సాధన సమితి సభ్యులు మాట్లాడుతూ. కావలి జిల్లా ఏర్పాటు ఆవశ్యకతను వివరించడానికి, కావలి జిల్లా ఏర్పడితే జరిగే అభివృద్ధి, కావలి జిల్లాగా ఏర్పడకపోతే జరిగే నష్టాలను ప్రజలకు వివరించడానికి ఈ కరపత్రాన్ని విడుదల చేస్తున్నట్లు కావలి జిల్లా సాధన సమితి సభ్యులు తెలిపారు జిల్లాల పునర్వ్యవస్థీకరణలో నెల్లూరు జిల్లా తీవ్రంగా నష్టపోతుందని అందులో భాగంగా కావలి ప్రాంతం మరింతగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఎటువంటి పరిశ్రమలు లేని పోర్టులు లేని ప్రాంతంగా మిగిలిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో కావలి కందుకూరు ఉదయగిరి కోవూరు మరియు ఆత్మకూరులోని ఉత్తర ప్రాంతాలును కలిపి కావలి జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరారు. కావలి జిల్లా కావడానికి కావలసిన అన్ని రకాల సౌకర్యాలు, అనుకూలతలు మెండుగా ఉన్నాయని అన్నారు. విశాలమైన సముద్ర తీరము, నేషనల్ హైవే, రైల్వే మార్గం, ముంబై జాతీయ రహదారి వంటి అను కూలతలు, విశాలమైన ప్రభుత్వ భూములు, పేరెందుకు గన్న విద్యాసంస్థలు, దగదర్తి ఏర్పోర్ట్, బిట్రగుంట రైల్వే హబ్, తదితర అనుకూలతలు ఉన్న ఈ సమయంలో కావాలని జిల్లాగా ప్రకటించాలని కోరారు. కావలి జిల్లాగా ఏర్పడకపోతే భవిష్యత్తులో విద్యార్థులు ఇతర జిల్లాలకు నాన్ లోకల్ గా మారి ఉపాధి అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉంది. జిల్లాక ఏర్పడితే వచ్చే పరిశ్రమలు విద్యార్థులకు అపారమైన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయి. రాజకీయంగా మంత్రివర్గంలో స్థానం లభించడం వలన జిల్లా అభివృద్ధికి కావలసినటువంటి నిధులు పుష్కలంగా వస్తాయి. అనేక యూనివర్సిటీలో పేరింటికి కన్నా విద్యాసంస్థలు వచ్చే అవకాశం ఉంటుంది. కావలి జిల్లాగా ఏర్పడడానికి ఇది మంచి అనుకూలమైనటువంటి సమయం. కావలి ప్రాంత ప్రజలు ప్రముఖులు అన్ని రంగాల ప్రజలు కావలి జిల్లా కోసం జరిగే ఉద్యమంలో పాల్గొంచుకోవాలని పిలుపు నిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కావలి జిల్లా సాధన సమితి సభ్యులు పులి చక్రపాణి కరవది భాస్కర్ పులి రజిని అఖిల గుంట రమేష్ గుడిపల్లి వేణు, మాకన కిషోర్, సిద్దు, ఐజాక్, దానియేలు తదితరులు ఉన్నారు

అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా ఈసీసీఈ డే

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు ఐసి డిఎస్ ప్రాజెక్టు పరిధిలోని రాపూరు మండలం లోని వేపినాపి సెక్టార్ గిలకపాడు-1 అంగన్వాడీ కేంద్రంలో శనివారం సేక్టర్ సూపర్ వైజర్ సౌజన్య అద్వర్యాన ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిడిపిఓ సునంద మాట్లాడుతూ పిల్లలకు ఏమి కావాలి తల్లుల కు ఏమి కావాలి ఎలాంటి ఆటలు నేర్పాలో వాటి గురించి తెలియజేశా రు. ప్రీ స్కూల్ ఆక్టివిటీస్ గురించి, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సుప్రజ, ఏడబ్ల్యూసి కవిత, తల్లు లు,పిల్లలు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని పూడ్చేశారు

విశాలాంధ్ర- ముత్తుకూరు: ముత్తుకూరు బీసీ కాలనీ వద్ద సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గతంలో మంత్రిగా ఉన్న సమయంలో వెనుకబడిన తరగతుల గృహ సముదాయానికి వేసిన శిలాఫలకాన్ని పూడ్చివేసి, ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ఇల్లు కట్టేసారని ముత్తుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు బో లిగర్ల శ్రీనివాసులు తహసిల్దార్ స్వప్నకు వినతి పత్రం ఇచ్చారు. ముత్తుకూరులో నివాసం ఉంటున్న యనమల గోపాల్ శిలాఫలకాన్ని మూర్తి పూడ్చి వేయడం జరిగిందని, అలాగే ప్రభుత్వ స్థలానికి సర్వే నెంబర్లు మార్చి రిజిస్టర్ కూడా చేయించుకోవడం జరిగిందని ఆయన ఆరోపించారు.దీంతో స్థానిక రెవెన్యూ అధికారులు విచారణ నిమిత్తం శనివారం యనమల గోపాల్ ప్రభుత్వ భూమిని రిజిస్టర్ చేయించుకుని కట్టిన భవన సముదాయాన్ని పరిశీలించి, అది వారికి ఏ విధంగా వచ్చిందో కూడా తమకు తెలియజేయాలని వివరాలను అడిగి తెలుసుకున్నారు.

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర- కలువాయి : శనివారం " స్వర్ణాంధ్ర స్వచ్చాంధ్ర" కార్యక్రమంలో భాగంగా కలువాయి మండలం కలువాయి గ్రామంలో ర్యాలీ నిర్వహించరు. కార్యక్రమంలో పరిశుభ్ర ఆంధ్ర ప్రదేశ్ సాధన కొరకు సంకల్పం తీసుకుంటూ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయడమైనది. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశు భ్రతల ప్రాధాన్యతలను, వర్షాకాలంలో కలిగే అనారోగ్య సమస్యలగురించి, వ్యాధుల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించరు, ఈ కార్యక్రమంలో కలువాయి డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి . జీవి. రమేష్ బాబు, కలువాయి పంచాయతీ కార్యదర్శి ఎన్. సుధాకర్ , కలువాయి గ్రామ సచివాల యల సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, బీవీఎన్ఆర్ జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు పెంచల పుల్లయ్య, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా ఆంధ్రకేసరి జయంతి వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: టంగుటూరు ప్రకాశం పంతులు 154 వ జయంతి సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బ్రాహ్మణ సేవా సంఘాల సమితి ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని మద్రాస్ బస్టాండ్ దగ్గర వారి విగ్రహం వద్ద నివాళులు అర్పించడం జరిగినది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుడ్ల దొన వాసుదేవరావు, ప్రధాన కార్యదర్శి,దుద్దుకూరు రమేష్, కోశాధికారి రామాయణం మణి శంకర్, జిల్లా నాయకులు సురభి సతీష్, శ్రీధర్ శర్మ, కే.శ్రీనివాస్ మూర్తి, జీ.వీ. సుబ్రహ్మణ్యం, నాగలక్ష్మి, పద్మావతమ్మ, జి.జయలక్ష్మి, కుముదా, ఛాయా కుమారి పాల్గొన్నారు.

వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తీసుకోండి

విశాలాంధ్ర- ముత్తుకూరు: ఈనెల 27వ తేదీ వినాయక చవితి సందర్భంగా విగ్రహాలను ఏర్పాటు చేసే వారు తప్పనిసరిగా ఆన్లైన్లో సింగిల్విన్ విధానంలో అనుమతులు తీసుకోవచ్చని కృష్ణపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి నాయక్, ఎస్ ఐ. శ్రీనివాసులు రెడ్డీ లు తెలిపారు. శనివారం కృష్ణపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే కమిటీ ముందస్తుగా అనుమతి తీసుకుని ఒక క్యూఆర్ కోడ్ను పొందాల్సి ఉంటుందన్నారు. అలాగే విగ్రహం ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు నిర్వాహకులు తప్పనిసరిగా రాత్రి వేళలో విగ్రహం వద్ద ఉండాల్సి ఉంటుందన్నారు. అలాగే ఎలాంటి సాంఘిక వ్యతిరేక కార్యకలాపాలు కూడా చేయరాదని ఆయన సూచించారు.

ప్రభుత్వ భూమి కబ్జా యత్నం

విశాలాంధ్ర- కలువాయి : కలువాయి మండలం రాజుపాలెం గ్రామంలో దండు పెంచిలయ్య అనే వ్యక్తి స్థానికంగా ఉన్న మాతమ్మ దేవస్థానం ముందు ఉన్న ప్రభుత్వ భూమిని , అలాగే గిరిజనులకు చెందిన వ్యవసాయ భూమిని ఆక్రమించి అటు ఎస్సీ, ఎస్టి కులాలకు చెందిన వారిని ఇబ్బంది పెడుతున్నారని వాళ్ళు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, వివరాల్లోకి వెళ్తే మాతమ్మ దేవస్థానం ముందు ఉన్న ప్రభుత్వ భూమి నీ దేవస్థాన ఉపయోగం మరియు కాలనీ వాసుల రోడ్డు మార్గానికి ఉపయోగించుకుంటున్నారు , దిన్ని స్థానికంగా ఉన్న పెంచిలయ్య అనే వ్యక్తి ఆక్రమించుకునేందుకు ప్రయత్నించగా స్థానికులు అడ్డుకొని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా వారు వచ్చి పరిశీలించి ఆ భూమి ప్రభుత్వ భూమి అని దీనికి ఎవరికి సంబంధం లేదు అని దీనిని కాలనీ వాసుల అవసరాలకు ఉపయోగించుకో వచ్చు అని హద్దులు చూపించి వెళ్ళిపోయారు, సదరు వ్యక్తి రెవెన్యూ అధికారుల పై అటు కాలనీ వాసులపై అసభ్య పద జలంతో మాట్లాడటం , బెదిరిస్తున్నారు అని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, అదే విధంగా గత 30 సంవత్సరాలు క్రితం గిరిజనులకు పట్టాలు ఇచ్చి ఉంటే వాటిని సైతం ఆక్రమించి అందులో పశువుల దొడ్లు వేసి వారు ప్రశ్నిస్తే దాడులకు సైతం దిగుతున్నారు అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ అయిన ఉన్నతాధికారులు స్పందించి దండు పెంచలయ్య ఆక్రమణలకు అడ్డుకట్ట వేసి తమకు న్యాయం చేయాలని గిరిజనులు మరియు అరుంధతి వాసులు కోరుతున్నారు.

అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా ఈసీసీఈ డే

విశాలాంధ్ర- మనుబోలు: వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మను బోలు మండలం లోని వీరంపల్లి (1) అంగన్వాడీ కేంద్రం లో శనివారం మడమనూరు సేక్టర్ సూపర్ వైజర్ పద్మజ అద్వర్యాన ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ విజయలక్ష్మి ఆదేశాల మేరకు ఈసీసీఈ డే కార్యక్రమం నిర్వహించమన్నారు. ముఖ్యంగా పిల్లలకు ఏమి కావాలి తల్లుల కు ఏమి కావాలి ఎలాంటి ఆటలు నేర్పాలో వాటి గురించి తెలియజేశారు. ప్రీ స్కూల్ ఆక్టివిటీస్ గురించి, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం గురించి తెలియ జేశారు. పిల్లలకు పిపి 1 పిపి 2 బుక్స్ గురించి క్లుప్తంగా వివరించ మన్నారు. స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర ప్రోగ్రాం మరియు పిల్లలు చేత పరిస ప్రాంతాలలో చెట్లు నాటించడ మైనది. ఈ కార్యక్రమంలో మడమనూరు సెక్టార్ సూపర్ వైజర్ పద్మజ, ఏడబ్ల్యూసి జ్యోతి ర్మియి, మాధవి ,టీచర్లు: కార్తీ, రాదా,స్వరాజ్యం తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.

భగవాన్ వెంకయ్య స్వామి ఆలయం వద్ద

ఆరాధన ఉత్సవాలు

విశాలాంధ్ర:-మనుబోలు: మనుబోలు మండలంలోని చెర్లోపల్లి గెట్ సమీపంలో ఉన్న శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి ఆరాధన ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆరాధనా మహెూ త్సవాల్లో భాగంగా స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం నూతన పట్టు వస్త్రాల సమర్పణ గణపతి పూజ మధ్యాహ్నం భారీ అన్న సంతర్పణ నిర్వహించడం జరిగింది. ఉభయ దాతలుగా వంకివోలు హరికృష్ణ రెడ్డి వారి కుటుంబ సభ్యులు వ్యవహ రించారు. అధిక సంఖ్యలో భక్తులు శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి వారిని దర్శించుకునితమ మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు శ్రీనివాసులు భక్తులందరికీ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఎరువులు కృత్రిమ కొరత ఏర్పరిస్తే చర్యలు

విశాలాంధ్ర- ముత్తుకూరు: రైతులకు అవసరమైనటువంటి ఎరువులను అందుబాటులో ఉంచాలని, కృత్రిమ ఎరువుల కొరత ఏర్పరిస్తే షాపులు యజమానులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వ్ఉన్నయ శాఖ పొదలకూరు సబ్ డివిజన్ ఏడిఏ శివ నాయక్ తెలిపారు. శనివారం మండలంలోని బ్రహ్మదేవం, ముత్తుకూరు లలో ఉన్న ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి జ్యోత్స్నా రాణి తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన షాపుల యజమానులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎరువుల నిల్వలు రైతులకు సరిపడా ఉన్నాయని, అలాగే పొదలకూరు సబ్ డివిజన్ పరిధిలోని అన్ని షాపులలో కూడా ఎరువులు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా షాపుల యజమానులు నిర్వహిస్తున్న ఎరువుల నిల్వలు, సేల్స్ వంటి రికార్డులను పరిశీలించారు.

స్వర్ణాంధ్ర-స్వచ్ఛంధ్రలో కార్యక్రమంలో కౌన్సిలర్

విశాలాంధ్ర- ఆత్మకూరు : కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వర్ణాంధ్ర, స్వచ్ఛంద కార్యక్రమం లో 20వ వార్డ్ కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి సురా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర , స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రతి వార్డు నందు నిర్వహించడం ఎంతో సంతోషమని, ఈ స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా మా వార్డు అయినటువంటి 20వ వార్డు నందు, మున్సిపాలిటీ పారిశుద్య కార్మికులతో పాల్గొని నా వంతు భాగంగా, రోడ్లు వీధులు శుభ్రం చేయడం జరిగింది.ఇలాగే ప్రతి ఒక్కరూ వాళ్ళ, వాళ్ళ సచివాలయ పరిధి అయినటువంటి అన్ని వార్డులలో , ప్రతి నెల మూడవ శనివారం ,జరుగుతున్నటువంటి ఈ కార్యక్రమాన్ని అందరూ కలిసి పాల్గొని,మన ఆత్మకూరు మున్సిపాలిటీని స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర గా, తీర్చిదిద్దుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు అధ్యక్షులు శ్రీనయ్య, సాదిక్ హుస్సేన్,నాగులూరు చిన్నబ్బాయి, కాబోలు, మరియు మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

రాజకీయ వ్యవస్థకు ఆదర్శప్రాయుడు టంగుటూరి

విశాలాంధ్ర-కావలి: దేశ స్వాతంత్రం కోసం పోరాడిన త్యాగశీలి ప్రకాశం పంతులు రాజకీయ వ్యవస్థకు ఆదర్శప్రాయుడని లోక్సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు త్యాగశీలి కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి ప్రకాశింపంతులు జయంతి సందర్భంగా ప్రకాశం జిల్లా నాగులుప్ప లపాడు మండలం వినోదిని రాయిని పాలెం లోప్రకాశం పంతులు జన్మించిన స్థలమైన ఈ గ్రామాన్ని మాలకొండ రెడ్డి సందర్శించి ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చేతుల మీదుగా ఆ గ్రామంలో ప్రకాశింపతులు విగ్రహాన్ని అప్పట్లో ఆవిష్కరించడం జరిగినదని తెలిపినారు మాలకొండ రెడ్డి ఆ గ్రామాన్ని సందర్శించి ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. నేటి యువత ప్రజా ప్రతినిధులు ప్రకాశం పంతులు దేశభక్తిని సామాజిక స్ఫూర్తిని స్వీకరించి దేశ ప్రగతికి తోడ్పడాలని కోరినారు

కొండేపి సర్పంచ్కు శుభాభివందనాలు: మోషే

విశాలాంధ్ర- కందుకూరు : కొండేపి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల అధికారి ఎస్సీ మహిళకు కేటాయించగా కొండేపి శాసనసభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనా రాయణ ఆశీస్సులతో ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి సంబంధించిన కొమ్ము సుశీలకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం కల్పించినందుకు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , బిజెపి ఎస్సీ మోర్చా ప్రకాశం జిల్లా అధ్యక్షులు పెరికె లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా కొండేపి పంచాయతీ పరిధిలోని సర్పంచ్ నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సర్పంచ్ సుశీల రవికుమార్ దంపతులను శాలువాతో సత్కరించారు.

నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు: ఎస్సై

విశాలాంధ్ర- కలువాయి :వినాయక చవితి సందర్భంగా ,కలువాయి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నందు ఎస్సై కోటయ్య మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈనెల 27వ తేదీ నుండి జరిగే వినాయక చవితి ఉత్సవాలకు గణేష్ ఉత్సావ్ యాంలో దరఖాస్తు చేసుకుని అనుమతులు పొందాలని. అనుమతులు లేని మండపాలపై చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై కోటయ్య తెలిపారు.

వెంకయ్య స్వామి 43 ఆరాధన మహోత్సవాలు

విశాలాంధ్ర కలువాయి : కలువాయి మండలంలోని పెన్న బద్దవోలు గ్రామం కొండ తిప్పపై వెలిసియున్న శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి 43వ ఆరాధన కార్యక్రమాలను సెప్టెంబర్ 3తేదీ నుండి నిర్వహిస్తున్నట్లు, భక్తులందరూ ఆరాధన మహోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కమిటీ సభ్యులు తెలిపారు.

సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర- ఆత్మకూరు : ఒంగోలు పట్టణంలో ఈనెల 23 24 25 తేదీల్లో జరుగు సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యమాల మధు పిలుపునిచ్చారు. 23 వ తేదీ జరిగే బహిరంగ సభకు ఆత్మకూరు పట్టణం నుంచి కూడా సిపిఐ కార్యకర్తలు తరలి వెళ్లారు. మూడు రోజులు పాటు జరిగే రాష్ట్ర మహాసభల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు మీద అదేవిధంగా గత కార్యక్రమాల సమీక్షించి భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందిస్తారు. ఒంగోలులో జరిగే రాష్ట్ర మహాసభల్లో భవిష్యత్తు పోరాటాల మీద అనేక తీర్మానాలు చేసి భవిష్యత్తు కార్యక్రమం రూపొందిస్తారు. ఈ కార్యక్రమంలో సిపిఐ టౌన్ కార్యదర్శి నాగరాజు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి హజరత్ అయ్యా , మాల కొండయ్య ఎన్ కొండయ్య రమణయ్య ఇంకా కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర -రాపూరు : మూడవ శనివారం సందర్భంగా ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చెపట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో బాగంగా రాపూరు మండలంలోని ఎగువ పంగిలి గ్రామంలోని ఎంపిపి పాఠశాలలో స్వర్ణ ఆంధ్రస్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాం ను ఎం టి ఎస్ ఉపాధ్యా యులు సయ్యద్ నైముద్దీన్ మరియు ఏస్. సుజాతమ్మ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు చాలా హుషారుగా ఆనందంగా పాల్గొనడం జరిగింది.

గణేష్ ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి:సిఐ

విశాలాంధ్ర-రాపూరు : జరగబోయే గణేష్ ఉత్సవాలకు అనుమతులు తప్పని సరి అని రాపూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,ఎస్ఐ వేంకట్ రాజెష్ తెలియజేసారు. పోలీస్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలో ఈనెల 27వ తేదీ నుండి జరిగే గణేష్ ఉత్సవాలకు నిర్వాహకులు పోలీస్ స్టేష న్లో అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్య నారాయణ సూచించారు. నిర్వాహకులు నిమజ్జనం రోజున అప్రమత్తంగా ఉంటూ ఉత్సవాలు ముగించాలని సూచించారు.

వినాయక చవితి మండపాలనికి అనుమతి తప్పనిసరి :ఎస్సై

విశాలాంధ్ర:-మనుబోలు : మనుబోలు మండలంలోని ప్రజలకు వినాయక చవితి ఉత్సవాలు శాంతి భద్రత సామరస్యంతో జరుపుకోవాలని ఎస్సై శివరాకేష్ తెలిపారు,ఈ సందర్భంగా ఆయన శనివారం వీడియోతో మాట్లాడుతూ నెల్లూరు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ సూచన మేరకు నెల్లూరు రూరల్ డిఎస్పి శ్రీనివాసులు పరిరక్షణలో పొదలకూరు సిఐ శివరామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నిబంధనలు పాటించాలని ఎస్ఐ శివ రాకేష్ తెలిపారు గతంలో బీసీ కాలనీలో జరిగిన సంఘటన మళ్లీ పునర్వతం కాకుండా చూడాలని కోరారు.

పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వార్లకు పల్లకి సేవ

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రం నందు శనివారం సందర్భంగా ఉదయం 4 గం లకు శ్రీ స్వామి వారికి అభిషేకం, 10.30. గంలకు శ్రీ వార్లకు కళ్యాణోత్సవం, మరియు సాయంత్రం గం.5.30. ల కు చెంచులక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నర సింహ స్వామి వారికి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చ కులు,వేదపండితుల మంత్రోచ్ఛరణలతో మంగళ వాయిద్య, గిరిజనుల వాయిద్య నడు మ సహస్ర దీపాలంకరణ సేవ వైభవం గా నిర్వహించడమైనది.భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సరఫరా,అన్నదానం మొదల గు కార్యక్రమాలు ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించారు,

విజయవాడలో జరిగే ఉపాధ్యాయుల మహా ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : కేంద్ర ప్రభుత్వం మెమో 57 అమలు కోసంఆగష్టు 25 న విజయవాడలో జరుగు 2003 ఉపాధ్యాయుల మహా ధర్నాను జయప్రదం చేయండి అని బిటిఏపిలుపు ఇచ్చింది 2003 ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మెమో 57 అమలు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని ఆగష్టు 25 న సోమవారం విజయవాడ ధర్నా చౌక్ వద్ద 2003 ఉపాధ్యాయుల ఫోరం తరపున చేయు ధర్నా కార్యక్రమాన్ని వందలాదిగా ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని బి టీ ఏ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మణి సుబ్బు, మాస ప్రసాద్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1 కంటే ముందు నియామక ప్రక్రియ పూర్తయి పరిపాలనా కారణాల వలన 2004 సెప్టెంబర్ ఒకటి తర్వాత విధుల్లో చేరినటువంటి ఉపాధ్యాయులు, ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం పాత పెన్షన్ అమలు చేయాలని, ఆ మెమో విడుదలయి సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకురాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయం అన్యాయం అని వారు వాపోయారు. ఎన్నికలలో హామీ ఇచ్చినటువంటి కూటమి ప్రభుత్వం, ప్రభుత్వం ఏర్పడి రెండో సంవత్సరం గడుస్తున్న ఇంతవరకు ఆహామీ ఊసేఎత్తకపోవడంఉపాధ్యాయులను,ఉద్యోగులను వహించడమేనని వారు తప్పు పట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మెమో 57 ను వెంటనే అమలు చేసి 11000 పై చిలుకు ఉపాధ్యాయులు,ఉద్యోగుల కుటుంబాలలో వెలుగులు నింపాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.మెమో 57 అమలు కోసం సోమవారం విజయవాడ ధర్నా చౌక్ వద్ద 2003 ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో జరుగు ధర్నా కార్యక్రమానికి బిటీఏ సంపూర్ణ మద్దతునిస్తుందని,జిల్లా నుంచి వందలాది మంది ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

ఆంధ్రకేసరిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర -కందుకూరు : ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులుని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ విజయ్ శ్రీనివాస్ అన్నారు. ఆంధ్ర కేసిరెడ్డి టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతి సందర్భంగా కోవూరు రోడ్డు నందు ఉన్న ప్రకాశం పంతులు విగ్రహం వద్ద ఆంధ్ర కేసరి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డాక్టర్ విజయ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు పేరును తన తండ్రి డాక్టర్ కంచర్ల రామయ్య తమ ఇంజనీరింగ్ కళాశాలకు ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలని పేరు పెట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ దామెరా హిమ వంశి, డీఎస్పీ సిహెచ్ వి బాలసుబ్రమణ్యం, పట్టణ టిడిపి అధ్యక్షులు ధామల్లేశ్వరరావు, ఆంధ్ర కేసరి సేవా సమితి ప్రెసిడెంట్ మంచిరాజు మురళీమోహన్, సమితి సభ్యులు, పట్టణ టిడిపి నాయకులు, బిజెపి నాయకులు, ఆంధ్రకేసరి అభిమానులు పాల్గొన్నారు.

స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర -ముత్తుకూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వర్ణ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీల పరిధిలో ప్రతి అధికారి చేయాల్సిన అవసరం ఉందని డిఎల్పిఓ వసుమతి, ఎంపీడీవో నాగమణి లు తెలిపారు. శనివారం ముత్తుకూరు మేజర్ పంచాయతీ పరిధిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం అన్ని పంచాయతీలో జరిగినట్టు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు: విద్యార్థులు తమ భవిష్యత్తు బాగుండాలి అంటే మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాల్సిన అవసరం ఉందని కృష్ణపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి నాయక్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఈదురు ఈశ్వరమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోలీస్ యాప్, యాంటీ డ్రగ్స్ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై ఆసక్తి కలుగజేసుకొని తల్లిదండ్రుల ఆశలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వారి ఆశలకు అనుగుణంగా తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఆయన తెలిపారు. నేటి యువతదే భారతదేశం భవిష్యత్తు అని ఆయన గుర్తు చేశారు.

అలాగనాధునికి 16 రోజుల పండుగ

విశాలాంధ్ర-ఆత్మకూరు: దేవి భూదేవి సమేత అలఘనాథ స్వామి వారి 16 రోజుల పండుగ నూతన కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా జరిగినది. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనగా, మహిళలచే లలిత సహస్రనామం, విష్ణు సహస్రనామం పారాయణాలు జరిగినవి. ఆ తరువాత భారతి సంగీత పిల్లలచే భక్తి గీత ఆలాపన మరియు అలఘనాథ స్వామి వారి భక్త మండలి పురుషులు మహిళలచే భజన కార్యక్రమం జరుగగా తదుపరి తీర్థ ప్రసాదాలు పంచినారు. ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనగా, అక్కడ పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కళ్యాణ మండపమునకు మరియు దేవస్థానానికి సహకరిస్తున్న దాతలకు,భక్తులకు, దేవాలయ కమిటీ వారు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.

డ్రోన్ శిక్షణా శిబిరం విజయవంతం

విశాలాంధ్ర-కందుకూరు : ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "స్మార్ట్ డ్రోన్ అభివృద్ధి వస్తు అంతర్జాలం, కృత్రిమ మేధస్సుతో" అనే ఆరు రోజుల శిక్షణా శిబిరం శనివారం విజయవంతంగా ముగిసింది. ఆగస్టు 18న ప్రారంభమైన ఈ శిబిరంలో మూడవ సంవత్సరం విద్యార్థులు విస్తృతంగా పాల్గొన్నారు. అటైన్ స్మార్ట్, ఎపిట్ పరిశోధన ప్రయోగశాలలు, హైదరాబాద్ భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ శిక్షణలో నిపుణులు కే. ప్రశాంత్, డి. విలియమ్, యం.డి మహమ్మద్ అబ్దుల్ బొహద్దిన్, విద్యార్థులకు డ్రోన్ రూపకల్పన, వస్తు అంతర్జాలం అన్వయాలు, కృత్రిమ మేధస్సు వినియోగంపై ప్రత్యక్ష ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇచ్చారు.కళాశాల ప్రతినిధి డా.కె. విజయ్ శ్రీనివాస్ మాట్లా డుతూ "పుస్తకాల జ్ఞానంతో పాటు పరిశ్రమల అవసరాలకు తగ్గట్టు ఆచరణాత్మక అవగాహన కల్పించడం మా లక్ష్యం. భవిష్యత్తు ఉద్యోగ అవకాశాలకు కృత్రిమ మేధస్సు, డ్రోన్ టెక్నాలజీ, వస్తు అంతర్జాలం కీలకం. అందుకే మా కళాశాల తరచూ వినూత్న శిక్షణా కార్యక్రమాలను చేపడుతోంది. ప్రిన్సిపాల్ డా. సి.హెచ్. రవికుమార్ మాట్లాడుతూ "డ్రోన్ సాంకేతికత వ్యవసాయం, వైద్య సేవలు, రక్షణ, సర్వే రంగాలలో విస్తృతంగా ఉపయోగపడుతోంది. ఈ కార్యక్రమంలో వర్క్ షాపు కోఆర్డినేటర్ మస్తాన్ వలి, విభాగ అధ్యాపకులు డా. హనుమంత్ రావు, రామ కోటేశ్వర రావు, శ్రీకాంత్, సోమినేని మాధవ, తదితరులు పాల్గొన్నారు.

హిందీ పండిత్ విభాగంలో రాపూరు విద్యార్థినికి ప్రథమ స్థానం

విశాలాంధ్ర-రాపూరు : డీఎస్సీ 2025లో హిందీ పండిత్ విభాగం లో రాపూరు విద్యార్థిని సయ్యద్. షబనాజ్ 84.65 పర్సెంట్ తో నెల్లూరు జిల్లాలొ ప్రథమస్థానం సాధించింది. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల నియామకం కోసం చేపట్టిన డీఎస్సీ 2025 ఫలితాలలో మండల కేంద్ర మైన రాపూరు పంచాయతీ పరిధి లోని మసీదుపేట గ్రామానికి చెందిన సయ్యద్ సిరాజ్, సయ్యద్ సర్తజ్‌ల కుమార్తె సయ్యద్ షబనాజ్ జిల్లా స్థాయిలో ఉపాధ్యాయ నియామకంలో ప్రథమ స్థానం సాధించడం పట్ల రాపూరు మండలానికి చెందిన పలువురు ఆమెకు అభినందనలు తెలిపారు. కాగా షబనాజ్ తల్లి సిద్దవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా నిర్వహిస్తున్నారు.

సిపిఐ బహిరంగ సభకు తరలి వెళ్తున్న కార్యకర్తలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : సిపిఐరాష్ట్ర మహాసభ సందర్భంగా ఒంగోలులో జరిగే ర్యాలీకి అధిక సంఖ్యలో నెల్లూరు జిల్లా నుంచి తరలి వెళ్లేందుకు నెల్లూరు జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల నుండి కార్యకర్తలు తరలి వెళ్లడం జరిగింది. నెల్లూరు నగరంలోని సంతపేట సిపిఐ కార్యాలయం వద్ద సిపిఐ నెల్లూరు జిల్లా కార్యదర్శి అరిగెల సాయి జండా ఊపి 3బస్సులు, 4కార్లు బయలుదేరగా కోవూరు వద్ద జిల్లా సహాయ కార్యదర్శి నంది పోగు రమణయ్య జండా ఊపి ఒక బస్సు ఒక టెంపుల్ బయలుదేరాయి అదేవిధంగా ఆత్మకూరు నుండి జిల్లా సహాయ కార్యదర్శి మధు ఆధ్వర్యంలో ఒక బస్సు బయలుదేరింది. కావలి నియోజకవర్గం నుండి ఒక బస్సు ఒక టెంపో బయలుదేరాయి జిల్లా మొత్తం నుండి ఆరు బస్సులు నాలుగు టెంపుల్ ఐదు కార్లలో భారీ సంఖ్యలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాయి నాయకత్వంలో ఒంగోలుకు తరలి వెళ్లిన యువజన విద్యార్థి మహిళ కార్మిక రైతు సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రదర్శనలో పాల్గొనేందుకు తరలి వెళ్లారు.

సిపిఐ రాష్ట్ర మహాసభలకు స్థానిక నేతలు

విశాలాంధ్ర- ముత్తుకూరు : భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర మహాసభలు ఒంగోలులో జరుగుతున్నందున సర్వేపల్లి నియోజకవర్గం నుండి పలువురు నాయకులు కార్యకర్తలు శనివారం మహాసభలకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గం కార్యదర్శి తుంగ ఏడుకొండలు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఇప్పటికే మండల మహా సభలను, నియోజకవర్గ మహాసభలను, జిల్లా మహాసభలను కూడా జరుపుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర మహాసభలను ఒంగోలులో నిర్వహిస్తున్నందున రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ మహాసభలకు హాజరవుతారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముజీబ్బాషా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కాకి వెంకట శేషయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొంటున్నారని ఆయన తెలిపారు.

పుస్తక ప్రదర్శనలో పాలపిట్ట ఆవిష్కరణ

విశాలాంధ్ర-కందుకూరు : మూడవ రాష్ట్రస్థాయి ఒంగోలు పుస్తక ప్రదర్శన సందర్భంగా ఆర్ట్స్ అండ్ లెటర్స్ మంచి సాహిత్యానికి నెలవు ఏర్పాటు చేసిన బుక్ స్టాల్ నందు పాలపిట్ట దీర్ఘ కావ్యాన్ని దమ్మాచార్య గాండ్ల హరిప్రసాద్, ప్రిన్సిపల్ దమ్మాల నాగేశ్వరరావు, ప్రొఫెసర్ అంజి బాబు, పుస్తక మహొత్సవ ఆర్ట్స్ అండ్ లెటర్స్ బుక్ స్టాల్ నిర్వాహకులు మేడికొండ ఆనంద్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ప్రకాశం జిల్లా ఒంగోలు నందు జరుగుతున్న పుస్తక ప్రదర్శనలలో పాలపిట్ట దీర్ఘ కావ్యం ఆవిష్కరించడం,పాలపిట్ట దీర్ఘ కావ్య రచయిత ముప్పవరపు.కిషోర్ మంచి సాహిత్యం అందించడం అభినందనీయమని ఆవిష్కర్తలు అభిప్రాయపడ్డారు. ఈనెల 24 వరకు జరగనున్న బుక్ స్టాల్ ను సాహితీ పరులందరూ సందర్శించాల్సినదిగా నిర్వాహకులు కోరారు. కవి ఉమ్మడిశెట్టి నాగేశ్వం రావు రచించిన మంచు పొగ కవితా సంకలనం తోపాటు ఉపాసక గాండ్ల.హరిప్రసాద్ సంకలనం చేసిన ఏది సనాతన ధర్మం పుస్తకాలను కూడా పరిచయం చేశారు.

ఉపాధ్యాయునికి ఇస్రో సర్టిఫికెట్

విశాలాంధ్ర- కలువాయి : జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ఇస్రో- మై గావ్ సంయుక్తంగా శనివారం నిర్వహించిన జాతీయ అంతరిక్ష దినోత్సవ క్విజ్ పోటీలలో పాల్గొన్నందుకు కలువాయికి చెందిన గణిత ఉపాధ్యాయులు చల్లా చంద్రశేఖర్ రెడ్డికి ఇస్రో సెక్రటరీ డాక్టర్ వి. నారాయణన్ సర్టిఫికెట్ ను అంతర్జాలం ద్వారా అందజేశారు. ఉపాధ్యాయుడు మాట్లాడుతూ చంద్రయాన్- 3 ప్రయోగం ద్వారా ఇస్రో ప్రజ్ఞాన్ రోవర్ ను చంద్రుని దక్షిణ ధ్రువంపై దిగిన సందర్భాన్ని పురస్కరించుకొని 2024 నుంచి ప్రతి ఏడాది ఆగస్టు 23ని జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు.

సురవరం సుధాకర్ రెడ్డి కి ఘన నివాళి:సిపిఐ జిల్లా కార్యాదర్శి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : సిపిఐ అగ్ర నేత సుధాకర్ రెడ్డి కి ఘనంగా నివాళి అర్పించిన భారత కమ్యూనిస్టు పార్టీ నెల్లూరు జిల్లాసమితి. శనివారం సంతపేటలోని రామకోటయ్య భవన్లో సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి అధ్యక్షతన సంతాప సభ జరిగింది ఈ సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగల సాయి,సీనియర్ నాయకులు పముజుల దశరథరామయ్య, వి రామరాజు మహిళా సంఘం నాయకురాలు కే వినోదమ్మ లు మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి మృతి భారత్ కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు అని ఆయన విద్యార్థిదశనుంచి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారు పార్లమెంటు సభ్యులుగా పార్లమెంట్లో ప్రజావాణిని ప్రజా సమస్యలపై గడమెత్తితమే కాకుండా ఎన్నో సమస్యల పరిష్కారానికి కృషిచేసిన వ్యక్తి విద్యార్థిగా నాయకుడిగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించి అంచలంచెలుగా ఎదుగుతూ భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి స్థాయికి వెళ్లిన మహా మేధావి గొప్ప తత్వవేత్త సుధాకర్ రెడ్డి సుధాకర్ రెడ్డి నెల్లూరు జిల్లాలో పలుమార్లు పోరాట కార్యక్రమంలో పాల్గొనడమే కాకుండా నెల్లూరు జిల్లా యొక్క సమస్యలను పార్లమెంట్లో వినిపించి ఆ సమస్య పరిష్కారానికి కృషి చేశారు. అటువంటి సుధాకర్ రెడ్డి మృతి భారతదేశపటికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్, షాన్వా జ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మస్తాన్ షరీఫ్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మున్నా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు లీలామోహన్, మహిళా సంఘం నెల్లూరు నగర అధ్యక్ష కార్యదర్శులు వనజ,సోఫియా చేనేత కార్మిక సంఘం నాయకులు సల్ల నర్సయ్య,పముజులహరి, సిపిఐ నగరనాయకులు పప్రతు ష్ శివమ్,తదితరులు పాల్గొని సుధాకర్ రెడ్డి కి ఘనంగా నివాళు లర్పించారు.

జిల్లాలో తొలివారం7.6 లక్షల మంది 'స్త్రీశక్తి' ప్రయాణాలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:జిల్లాలో స్త్రీశక్తి పథకం ఆరంభించాక తొలి వారం 7,64,311 మంది మహిళలు ఉచిత ప్రయాణాన్ని వినియోగించుకున్నారని జిల్లా ప్రజా రవాణా అధికారి షేక్ షమీమ్ తెలిపారు.శనివారం ఆమె కార్యాలయం లో మాట్లాడుతూ ఆగస్టు15న ఈ పథకం ప్రారంభం కాగా,22 వ తేదీ వరకు పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ వంటి మూడు రకాల బస్ లలో మొత్తం14,88,537 మంది ప్రయాణించారన్నారు. వీరిలో మహిళలు 7,64,311 మంది కాగా, టికెట్లు తీసుకుని ప్రయాణించిన పురుషులు7,24,226 మంది ఉన్నారు. ఈవిధంగా వారం రోజుల్లో కలిపి మహిళలకు రు. 2,91,98,935 రూపాయల మేర ఈ పథకం ద్వారా లబ్ధి కలిగిందన్నారు. స్త్రీశక్తి పథకం ఆరంభమయ్యాక మూడు రకాల బస్సుల్లో మహిళా ప్రయాణికులు క్రమంగా పెరుగుతుండగా, పురుషుల సంఖ్య తగ్గుతోందని, గతంలో సగటున పురుష, మహిళా ప్రయాణికుల నిష్పత్తి 60:40 గా ఉండేదని, స్త్రీశక్తి పథకం మొదలయ్యాక పురుష ప్రయాణికుల సంఖ్య 48.65 శాతంగా ఉండగా, మహిళా ప్రయాణికుల సంఖ్య 51.35 శాతానికి పెరిగినట్లు ఆమె తెలియజేశారు.

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో' వ్యాన: ఆవిష్కరణ

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : నెల్లూరులోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ శనివారం సేకరణకు సంబంధించి' వ్యాన' ను ఆవిష్కరించారు .జెమ్‌స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్‌లో సొగసైన 'వ్యాన' కలెక్షన్‌తో పాటు, అద్భుతమైన రత్నాలు మరియు అన్‌కట్ వజ్రాలతో కూడిన సాంప్రదాయ ఆభరణాల సేకరణను మలబార్ గోల్డ్ డైమండ్స్ ప్రదర్శిస్తోంది. ఈ ఫెస్టివల్లో భాగంగా, వినియోగదారులు అన్ని రకాల రత్నాలు మరియు అన్‌కట్ వజ్రాల ఆభరణాల తరుగు ఛార్జీలపై 25% వరకు తగ్గింపును పొందవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రత్యేక ఆఫర్ సెప్టెంబర్ 7, 2025 వరకు అందుబాటులో ఉంటుంది. వినియోగదారులే ఈ కార్యక్రమాన్ని ఆవిష్కరించడం విశేషం.

ప్రకాశం పంతులకు నివాళులు

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: ఆంధ్ర రాష్ట్రం తొలి సీఎం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా, ఆయన విగ్రహానికి న్యాయవాది, సామాజికవేత్త ఇర్ల వెంకటరమణయ్య పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. తొలుత నగరంలోని ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాల వేసి, నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వెంకటరమణయ్య మాట్లాడుతూ భారతదేశానికి స్ఫూర్తి ప్రదాత ఆయన అని అభిప్రాయం వ్యక్తం చేశారు. యువతరానికి ఆయన స్ఫూర్తిదాయకమని కొనియాడారు. నేటి యువతరం మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మంచి పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగి తాళ్లూరు పెంచలయ్య, రమణారావు రిటైర్డ్ ఆర్టిసి ఉద్యోగి రమణారావు, శర్మ ఉమారావు తదితరులు పాల్గొన్నారు.

ఎం జె మాణిక్యరావు

శతజయంతి ఉత్సవాలు ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-కావలి: జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో అధ్యాపక ఉద్యమ నేత అయిన ఎం.జె. మాణిక్యరావు శతజయంతి ఉత్సవ ప్రారంభోత్సవ కార్యక్రమం ఈరోజు ఉదయం గం. 10.30 ని. లకు కళాశాలలోని శంకరం హాల్ నందు ప్రారంభమైంది. ఈ ఉత్సవాలను జవహర్ భారతి అధ్యాపక సంఘం మరియు ఎంజీఎం మెమోరియల్ కమిటీ సంయుక్తంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి అధ్యాపక సంఘం అధ్యక్షులు అయిన డాక్టర్ పి. ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి. సుధాకర్ రెడ్డి ప్రసంగిస్తూ ఎయిడెడ్ అధ్యాపకులకు వేతనాలు సాధించడంలో, పెన్షన్ సౌకర్యం పొందుటలో, జీతాలు వారి వారి అకౌంట్లకు నేరుగా జమ అయ్యే సదుపాయం మాణిక్యరావు కృషి ఎంతో ఉంది అని తెలిపారు. ఎం జె ఎం మెమోరియల్ కమిటీ సెక్రటరీ మరియు గుంటూరు ఏ.సీ. కళాశాల ప్రిన్సిపాల్ అయిన డాక్టర్ ఎం. మోజెస్ మాట్లాడుతూ ఎయిడెడ్ వ్యవస్థ బలోపేతానికి, వైభవానికి మాణిక్యరావు అవిరళ కృషి, సేవానిరతే కారణమని తెలిపారు. కళాశాల విశ్రాంత అధ్యాపకులు వి. చెంచయ్య ప్రసంగిస్తూ మాణిక్యరావు జీవితమంతా అధ్యాపకుల శ్రేయస్సు కోసమే వెచ్చించడం జరిగిందని తెలియజేశారు. ఎం జే ఎం మెమోరియల్ కమిటీ జాయింట్ సెక్రెటరీ మరియు మాణిక్యరావు రావు కుమారుడైన విజయ్ కుమార్ మాట్లాడుతూ జీవితంలో పదిమంది ఎదుగుదలకు ఎప్పుడు తోడ్పడుతూ ఉండమని తన తండ్రి తెలియజేసే వారని దానిని అనుసరిస్తున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతి ప్రదానం చేయబడింది.

సబ్ జైలులో న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర-కావలి: కావలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అథితులుగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ. సుధాకర్ స్పెషల్ మేజిస్టేట్ వై. పరుసురాం హాజరై మంచి ప్రవర్తన తో నడచుకొని సమాజం లో గౌరవం గా జీవించాలని అక్కడ వున్న ఖైదీ లకు తెలిపారు. అక్కడ అందించున్న ఆహార పదార్థలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్య క్రమంలో, లీగల్ ఎయిడ్ మెంబరు ఐ. సాయి ప్రసాద్, జైలు సూపరిన్డెంట్ చిన సుబ్బపియ్య. లోక్ అదాలత్ సిబ్బంది, జైలు సిబ్బంది ఖైదీలు పాల్గొన్నారు.